**United International Journal of Multidisciplinary Research**
ISSN: 3048-6726 (UIJMR) Impact Factor: 6.934 (SJIF)
An International Peer-Reviewed and Refereed Multidisciplinary Journal
www.uijmr.in Vol-3, Special Issue-II ,2026

# భారతీయ జ్ఞానవ్యవస్థలో భాషలు మరియు సాహిత్యం

- భమిడిపాటి గౌరీశంకర్
తెలుగు విభాగాధిపతి,
గాయత్రి కాలేజ ఆఫ్ సైన్స్ & టెక్నాలజీ,
శ్రీకాకుళం జిల్లా – 9492858395

భారతదేశం భాషా వైవిధ్యానికి, సాహిత్య సంపదకు ప్రసిద్ధి చెందిన దేశం. ప్రపంచంలో అనేక భాషలు మాట్లాడే దేశాలలో భారతదేశం అగ్రస్థానంలో ఉంటుంది. భారతీయ భాషలు కేవలం సంభాషణ సాధనాలు మాత్రమే కాక, భారతీయ జ్ఞాన వ్యవస్థకు మూలాధారాలు. భారతీయ జ్ఞాన వ్యవస్థ అనగా జీవితం, ధర్మం, తత్వం, శాస్త్రం, కళలు, సాహిత్యం అన్నింటినీ సమగ్రంగా చూడగల దృష్టి. ఈ వ్యవస్థలో భాష జ్ఞానాన్ని నిల్వచేసే సాధనంగా, సాహిత్యం ఆ జ్ఞానాన్ని తరతరాలకు అందించే శక్తివంతమైన మాధ్యమంగా నిలిచింది. భారతీయ సంప్రదాయంలో జ్ఞానం అనేది అనుభవాత్మకమైనది. అందువల్ల భాష మరియు సాహిత్యం జీవనానుభూతిని వ్యక్తీకరించే సాధనాలుగా ఎదిగాయి. భారతీయ భాష, సంప్రదాయానికి మూలం సంస్కృతం. సంస్కృతం ద్వారా వేదాలు, ఉపనిషత్తులు, ఇతిహాసాలు, పురాణాలు, తత్వ గ్రంథాలు, శాస్త్ర గ్రంథాలు రూపొందాయి. సంస్కృతం ఒక శాస్త్రీయ భాషగా అభివృద్ధి చెందింది. పాణిని రచించిన "అష్టాధ్యాయీ" వ్యాకరణ గ్రంథం ప్రపంచ భాషాశాస్త్రంలో అపూర్వ కృషిగా గుర్తించబడింది. ఇది భాషా నిర్మాణాన్ని నియమబద్ధంగా విశ్లేషించింది. భర్తృహరి రచించిన "వాక్యపదీయం" భాషా తత్వాన్ని ప్రతిపాదించింది. 'భాష కేవలం పదాల సమాహారం కాదు, అది ఆలోచనకు మూలం అని పేర్కొంది.' వేదాలు భారతీయ సాహిత్య సంప్రదాయంలో అత్యంత ప్రాచీన గ్రంథాలు. ఇవి మంత్రాల సమాహారం మాత్రమే కాక, ప్రకృతి పట్ల గౌరవం, ధర్మ బావన, ఆధ్యాత్మిక అన్వేషణ వంటి అంశాలను ప్రతిబింబిస్తాయి.

**నాలుగు వేదాలు :**

**ఋగ్వేదం, యజుర్వేదం, సామవేదం, అథర్వణ వేదం.** వేదాలలో ఛందస్సు, శాస్త్రం వికశించింది. శబ్దాన్ని పవిత్రంగా భావించిన భారతీయ సంప్రదాయం "నాదబ్రహ్మం" అనే భావనను ప్రతిపాదించింది. ఉపనిషత్తులు భారతీయ తత్వ సాహిత్యానికి హృదయం. ఇవి ఆత్మ, బ్రహ్మ, మోక్షం, వంటి భావనలను భాష ద్వారా లోతుగా వ్యక్తీకరించాయి. "తత్ త్వం అసి" వంటి మహావాక్యాలు భారతీయ జ్ఞాన వ్యవస్థలో భాష తత్వాన్ని ఎలా మోసుకెళుతుందో చూపిస్తాయి. ఉపనిషత్తుల ద్వారా భాష ఆధ్యాత్మిక అనుభూతికి సాధనంగా మారింది.

భారతీయ జ్ఞానాన్ని ప్రజలకు చేరువ చేసిన ప్రధాన సాహిత్య రూపాలు ఇతిహాసాలు.

**రామాయణం:** వాల్మీకి రచించిన రామాయణం ధర్మం, ఆదర్శ జీవితం, కుటుంబ విలువలను ప్రతిపాదించింది.

**మహాభారతం :** వ్యాస మహర్షి రచించిన మహాభారతం ప్రపంచంలోనే అతిపెద్ద ఇతిహాసం. ఇందులో రాజనీతి, నైతికత, మానవ సంబంధాల సంక్లిష్టత వివరించబడింది. ఇతిహాసాలు ధర్మాన్ని కథారూపంలో ప్రజలకు అందించిన జ్ఞాన సాధనాలు. పురాణాలు భారతీయ జ్ఞాన వ్యవస్థలో ధర్మం, భక్తి, సృష్టి తత్వం, చరిత్ర, భూగోళం వంటి అంశాలను కథల రూపంలో ప్రజలకు అందించాయి. 18 మహాపురణాలు

**United International Journal of Multidisciplinary Research**
ISSN: 3048-6726 (UIJMR) Impact Factor: 6.934 (SJIF)
An International Peer-Reviewed and Refereed Multidisciplinary Journal
www.uijmr.in Vol-3, Special Issue-II ,2026

భారతీయ సంస్కృతికి విజ్ఞాన భాండాగారాలుగా నిలిచాయి. భారతీయ సాహిత్యంలో కావ్య సంప్రదాయం అత్యంత సంవృద్ధిగా వికశించింది. కాళిదాసు రచనలు కావ్య సౌందర్యానికి పరాకాష్ఠ. భారతీయ కావ్య శాస్త్రంలో రస సిద్ధాంతం ప్రధానమైనది. భరతముని నాట్యశాస్త్రంలో పేర్కొన్న **తొమ్మిది రసాలు** భారతీయ సాహిత్య విమర్శకు మూలం.

భారతీయ జ్ఞాన వ్యవస్థలో సాహిత్యాన్ని కేవలం వినోద సాధనంగా కాకుండా, ఒక ఆధ్యాత్మిక అనుభూతిగా పరిగణించారు. భరతముని రచించిన నాట్యశాస్త్రంలో రస సిద్ధాంతం ప్రధానంగా ప్రతిపాదించబడింది. "రసం" అంటే పాఠకుడు లేదా ప్రేక్షకుడు అనుభవించే భావోద్వేగ పరిపక్వత. **భరతుడు చెప్పిన తొమ్మిది రసాలు :** 1. శృంగార 2. హాస్య 3. కరుణ 4. రౌద్ర 5. వీర 6. భయానక 7. భీభత్స 8. అద్భుత 9. శాంత. ఈ సిద్ధాంతం ప్రపంచ సాహిత్య విమర్శలో భారతీయుల ప్రత్యేక కృషిగా నిలిచింది. అబినవగుప్తుడు ఈ రస సిద్ధాంతాన్ని మరింత విస్తరించి, కావ్యానుభూతి ద్వారా మానవుడు ఒక అంతర్గత శాంతిని పొందుతాడాని పేర్కొన్నాడు.

**ధ్వని సిద్ధాంతం – కావ్యంలో అంతర్భావం :** భారతీయ సాహిత్య విమర్శలో మరో గొప్ప సిద్ధాంతం "ధ్వని సిద్ధాంతం" ఆనందవర్ధన రచించిన 'ధ్వన్యాలోకము' కావ్యంలో ప్రధాన భావం ప్రత్యక్షంగా కాకుండా, అంతర్భావంగా (suggestion) వ్యక్తమవుతుందని చెప్పాడు. ఉదాహరణకు ఒక పద్యం బాహ్యంగా ఒక విషయాన్ని చెప్పినా, లోతుగా మరో భావాన్ని సూచిస్తుంది. ఈ "సూచనాత్మకత"నే ధ్వని అంటారు. ఈ సిద్ధాంతం భారతీయ కావ్య తత్వాన్ని ప్రపంచ సాహిత్య విమర్శలో ప్రత్యేక స్థానంలో నిలిపింది. భారతీయ జ్ఞాన వ్యవస్థలో భక్తి ఉద్యమం ఒక విప్లవాత్మక పరిణామం. ఇది సంస్కృతం పరిమితులను దాటి ప్రజాభాషలలో ఆధ్యాత్మిక జ్ఞానాన్ని విస్తరించింది.

**భక్తి ఉద్యమ లక్షణాలు:**

దేవునిపై ప్రేమ
కులవ్యవస్థకు వ్యతిరేక భావన
ప్రజభాషలో రచనలు
సామాజిక సమానత్వం

తమిళంలో ఆళ్వార్లు, నాయనార్లు, తెలుగులో అన్నమయ్య, హిందీలో కబీర్, మీరాబాయి వంటివారు భక్తి సాహిత్యాన్ని ప్రజల జీవితంలో భాగం చేశారు. భక్తి ఉద్యమము భాషను ప్రజల ఆధ్యాత్మిక స్వరంగా మార్చింది.

సంస్కృతం నుండి ప్రాకృతులు, అపభ్రంశాలు, తరువాత తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, బెంగాలీ, హిందీ వంటి ప్రాంతీయ భాషలు పుట్టాయి. ఈ ప్రాంతీయ భాషల ద్వారా భారతీయ జ్ఞానం మరింత విస్తృతంగా ప్రజావర్గాలకు చేరింది.

**తెలుగు సాహిత్యంలో :**

**నన్నయ – ఆంధ్ర మహాభారతం ప్రారంభం**
**తిక్కన – మధ్య భాగం**
**ఎర్రన – ముగింపు**
**శ్రీనాథుడు – కావ్యవైభవం**
**అన్నమయ్య – భక్తి సాహిత్యం**

**United International Journal of Multidisciplinary Research**
ISSN: 3048-6726 (UIJMR) Impact Factor: 6.934 (SJIF)
An International Peer-Reviewed and Refereed Multidisciplinary Journal
www.uijmr.in Vol-3, Special Issue-II ,2026

ఇవన్నీ భారతీయ జ్ఞాన వ్యవస్థను తెలుగు ప్రజలలో సజీవంగా నిలిపాయి. ప్రాంతీయ భాషలు భారతీయ జ్ఞానానికి వాహకాలు. భారతీయ సాహిత్య సంప్రదాయం లిఖిత రూపంలో మాత్రమే కాక, మౌఖిక పరంపరగా కూడా కొనసాగింది.

**గ్రామీణ సమాజాలలో :** కథలు, పాటలు, సామెతలు, జానపద గాథలు ప్రజలలో నైతిక విలువలను బోధించాయి. పంచతంత్రం, హితోపదేశం వంటి నీతి కథలు పిల్లలకు జీవన విజ్ఞానాన్ని అందించాయి. భారతీయ తత్వంలో భాషకు ఆధ్యాత్మిక ప్రాధాన్యత ఉంది. భర్తృహరి ప్రతిపాదించిన "శబ్దబ్రహ్మ సిద్ధాంతం" ప్రకారం ప్రరామసత్యం శబ్దరూపంలోనే వ్యక్తమవుతుంది. భాష అనేది ఆలోచనకు మూలం

**వాక్కు ఒక శక్తి :** సరస్వతి దేవిని విద్య – వాక్కు దేవతగా పూజించడం ఈ భావనకు ఉదాహరణ. భాష భారతీయ జ్ఞాన వ్యవస్థలో పవిత్రమైన సాధనం. భారతీయ సాహిత్య సంప్రదాయంలో మహిళా రచయిత్రుల పాత్ర కూడా ముఖ్యమైనది. ప్రాచీన భారతంలో మహిళలు విద్య, తత్వం, భక్తి రంగాలలో తమ కృషిని చూపించారు. వేద కాలంలో అపాలా, లోపాముద్ర వంటి మహిళా ఋషులు వేద మంత్రాలను రచించారు. ఇది భారతీయ జ్ఞాన వ్యవస్థలో మహిళల మేధస్సుకు ఉన్న స్థానం సూచిస్తుంది. మధ్యయుగ భక్తి ఉద్యమంలో మీరాబాయి, అక్కమహాదేవి వంటి మహిళా సంతులు భక్తిసాహిత్యాన్ని సమృద్ధి చేశారు. తెలుగు సాహిత్యంలో ముద్దుపళని వంటి రచయిత్రులు ప్రత్యేక గుర్తింపును పొందారు. ఈ విధంగా భారతీయ జ్ఞాన వ్యవస్థలో సాహిత్యం సమాజంలోని అన్ని వర్గాలకు చెందినదని తెలుస్తుంది.

**భారతీయ సాహిత్యం – ధర్మబోధ మరియు నైతికత సాధనం :** భారతీయ సంప్రదాయంలో సాహిత్యం వినోదం కోసం మాత్రమే కాదు; అది ధర్మబోధ సాధనంగా కూడా పనిచేస్తుంది. రామాయణం ఆదర్శ జీవితాన్ని చూపిస్తే, మహాభారతం మానవ జీవితంలోని సంక్లిష్టతను వివరిస్తుంది. పురాణాలు భక్తి, ధర్మం, సృష్టి తత్వాన్ని ప్రజలకు అందించాయి. పంచతంత్రం, హితోపదేశం వంటి కథలు నైతిక, రాజకీయ విజ్ఞానం, మానవ సంబంధాల అవగాహనను అందించాయి. అందువల్ల భారతీయ సాహిత్యం ఒక "జీవన పాఠశాల"గా నిలిచింది. ఆధునిక కాలంలో కూడా భారతీయ జ్ఞాన వ్యవస్థ భాషా సాహిత్య రంగంలో కొనసాగుతుంది. రవీంద్రనాథ్ ఠాగూర్ భారతీయ ఆధ్యాత్మికతను ఆధునిక భావాలతో మేళవించాడు. శ్రీ అరవిందో భారతీయ తత్వాన్ని ఆధునిక మానవ వికాస సిద్ధాంతంగా ప్రతిపాదించాడు. **తెలుగు సాహిత్యంలో : గురజాడ – సామాజిక చైతన్యం, శ్రీశ్రీ – ప్రగతిశీల భావన, విశ్వనాథ – సంప్రదాయ తాత్వికత.** ఈ రచయితల భారతీయ సంప్రదాయాన్ని ఆధునికతతో అనుసంధానం చేశారు. భాష అనేది జ్ఞానాన్ని మోసుకెళ్ళే వాహనం. ఒక భాష అంతరించిపోతే, ఆ భాషలోని జ్ఞాన సంపద కూడా కోల్పోతాం. భారతదేశంలో అనేక చిన్న భాషలు ప్రమాదంలో ఉన్నాయి. అందువల్ల భారతీయ భాషల పరిరక్షణ భారతీయ జ్ఞాన వ్యవస్థ భవిష్యత్తును అందించడంలో కీలకం. నూతన విద్య విధానం (NEP 2020) భారతీయ భాషలకు ప్రాధాన్యత ఇవ్వడం ఈ దిశగా ముఖ్యమైన అడుగు.

**డిజిటల్ యుగంలో భారతీయ భాషలు మరియు సాహిత్యం:** ఈరోజు డిజిటల్ సాంకేతిక భారతీయ భాషా సాహిత్యానికి కొత్త అవకాశాలు అందిస్తోంది.

**ఉదాహరణలు :** డిజిటల్ లైబ్రరీలు, ఆన్ లైన్ సాహిత్య వేదికలు, భాషా అనువాద సాంకేతికత కృత్రిమ మేధ ఆధారిత భాషా సంరక్షణ ఈ మార్గాల ద్వారా భారతీయ జ్ఞాన వ్యవస్థ పంచవ్యాప్తంగా వ్యాప్తి చెందగలదు. డిజిటల్ యుగం భారతీయ భాషలకు సవాలు మాత్రమే కాక అవకాశంగా కూడా నిలుస్తోంది. భారతీయ జ్ఞాన వ్యవస్థలో భాషలు మరియు సాహిత్యం అత్యంత కీలకమైన స్థానం కలిగి ఉన్నాయి. వేద సాహిత్యం నుండి ఆధునిక రచనల వరకు భారతీయ భాషా సంప్రదాయం జ్ఞానాన్ని తరతరాలకు

అందించింది. సంస్కృతం ద్వారా శాస్త్రీయ భాషా నిర్మాణం ఏర్పడింది. ప్రాంతీయ భాషల ద్వారా జ్ఞానం ప్రజల్లోకి విస్తరించింది. భక్తి ఉద్యమం ద్వారా సామాజిక సమానత్వ సందేశం వచ్చింది. రస సిద్ధాంతం, ధ్వని సిద్ధాంతం వంటి కావ్య తత్వాలు భారతీయ సాహిత్య విమర్శకు శిఖరంగా నిలిచాయి. భారతీయ భాషలు ఒక సాంస్కృతిక ఐక్యతను నిర్మించాయి. ఈ సంపదను పరిరక్షించడం మన బాధ్యత. భాషలు నిలచినంతకాలం భారతీయ జ్ఞాన వ్యవస్థ కూడ సజీవంగా కొనసాగుతుంది. భవిష్యత్తులో భారతీయ భాషా సాహిత్యాన్ని ఆధునిక విద్యా విధానంతో, డిజిటల్ సాంకేతికతతో సమన్వయం చేస్తే భారతీయ జ్ఞానం ప్రపంచానికి మరింత ప్రాసంగికమవుతుంది.

ఆధార గ్రంధాలు :

1. పాణిని – అష్టాధ్యాయి – విక్టరీ ప్రెస్ - హైదరాబాద్
2. వాల్మీకి – రామాయణం – గీతా ప్రెస్ – గోరఖ్ పూర్
3. వ్యాసుడు – మహాభారతం – గీతా ప్రెస్ - గోరఖ్ పూర్
4. కబీర్ – వచనాలు – ఎమెస్కో ప్రచురణ
5. Dr. s. Radhakrishnan – Indian Philosophy – JAICO Publications - New Delhi